RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

7382966665

7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 156 శుక్రవారం, ఏప్రిల్ 04 2025 , పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH



## కెసిఆర్‌కు హైకోర్టులో ఊరట

**హైదరాబాద్,ఏప్రిల్3 :** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. 2011లో నమోదైన రైల్‌రోకో కేసును ఉన్నత న్యాయ స్థానం కొట్టివేసింది. తెలంగాణ ఉద్యమ సమయంలో 2011 ఆగస్టు 15న సికింద్రాబాద్‌లో రైల్‌రోకో నిర్వహించారు. పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితు లు చెప్పిన వాంగ్మూలం ఆధారంగా కెసిఆర్‌ను 13వ నిందితు డిగా రైల్వే పోలీసులు చేర్చారు. ఈ మేరకు ప్రజా ప్రతినిధుల కోర్టులో పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు. ఈ కేసు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో కేసును కొట్టివేయాలం టూ కెసిఆర్ పిటిషన్ దాఖలు చేశారు. రైల్‌రోకో జరిగిన సమయంలో కెసిఆర్ సంఘటన స్థలంలో లేరని ఆయన తరపు న్యాయవాది వాదిం చారు. కెసిఆర్ పిలుపుతోనే రైల్‌రోకో నిర్వహించారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం కెసిఆర్ పై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

## ప్రభుత్వ ఆస్తులను వైఎస్ఆర్ కాపాడారు: భట్టి

**హైదరాబాద్:** హెచ్ సియు కు సంబంధించిన ఇంచు భూమిని కూడా తాము తీసుకోమని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. పర్యావరణానికి ఎలాంటి ఇక్కట్లు కలగకుండానే అభివృద్ధి ఉంటుందని హామీ ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూములపై వివాదం రగులుతున్న నేపథ్యంలో భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు.. ప్రభుత్వాన్ని కాపాడుతామని అన్నారు. చంద్రబాబు హయాంలో బిల్లీరావుకు కట్టబెట్టిన భూముల కేటాయింపులను రద్దు చేసి దానిపై న్యాయపోరాటం చేసినది దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, ఐఎంజి బోగస్ కంపెనీ చెప్పడంతో పాటు ప్రభుత్వ ఆస్తులను కాపాడారని తెలియజేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తి వేస్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.



## రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

- సభలో ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
- సుదీర్ఘ చర్చ అనంతరం ఓటింగ్
- బిల్లు రాజ్యాంగంపై దాడి అన్న సోనియా




**న్యూఢిల్లీ,ఏప్రిల్ 03:** సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభలో ఆమోదం పొం దిన వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఎగువసభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభించారు. ఈ బిల్లుపై

వివరాలు 2లో

## హైకోర్టులోనూ కొనసాగిన విచారణ

- 7వతేదీకి వాయిదా వేసిన హైకోర్టు



**హైదరాబాద్,ఏప్రిల్3 :** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగింది. 400 ఎకరాల్లో చెట్ల నరికివేత పనులు ఆపాలని దాఖలైన పిటిషన్లపై హైకోర్టు స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కేసు విచారణను ఈ నెల 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దని

వివరాలు 2లో

## గచ్చిబౌలి భూములపై ప్రభుత్వానికి షాక్

- చెట్ల నరికివేతపై ధర్మాసనం సీరియస్
- చట్టాన్ని ఎలా చేతుల్లోకి తీసుకుంటారు
- ఎలాంటి పనులు చేపట్టవద్దన్న సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ,ఏప్రిల్3:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. సుమోటాగా కేసు స్వీకరించిన ధర్మాసనం.. ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దంటూ స్టే విధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై జస్టిస్ గవాయ్ ధర్మాసనం సీరియస్ అయ్యింది. మూడ్రోజుల వ్యవధిలో



వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. దీన్ని చాలా సీరి యస్ అంశంగా పరిగణించింది. చట్టాన్ని చేతు ల్లోకి ఎలా తీసుకుంటారంటూ

వివరాలు 2లో



## సుప్రీం తీర్పుతో సెంట్రల్ వర్సిటీ విద్యార్థుల హర్షం

**హైదరాబాద్,ఏప్రిల్3:** కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూలో విద్యార్థులు సంబురాలు నిర్వహించారు. సుప్రీంకోర్టు తీర్పుతోనైనా రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలు విరమించుకోవాలని విద్యార్థులు సూచించారు. జీవ వైవిధ్యాన్ని కాపాడుకునేందుకు పోరాటం కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

## బిసి గర్జనకు రాహుల్ వస్తాడని చెప్పలేదు

- అయినా కాంగ్రెస్ అగ్రనేత మద్దతు ఉంది
- డిల్లీ బిసి గర్జాన సభపై పిసిసి చీఫ్



**హైదరాబాద్,ఏప్రిల్3:** తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారిన బీసీ రిజర్వేషన్లపై టీపీసీసీ నేత మహేష్ గౌడ్ స్పందించారు. రాహుల్ గాంధీ బీసీ గర్జనకు హాజరవుతారని కాంగ్రెస్ ఎప్పుడు ప్రకటించ లేదని స్పష్టం చేశారు. వక్ఫ్ బిల్లుతో సంబంధం ఉన్న అంశాల కారణంగా రాహుల్ గాంధీ ఈ కార్యక్రమానికి రాలేకపోయారని తెలిపారు. అయితే, బీసీ రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ పూర్తి మద్దతు ఇస్తారని హామీ ఇచ్చారు. అలాగే హైదరాబాదులోని సెంట్రల్ వర్సిటీ భూ ములపై ఇటీవల జరుగుతున్న చర్చ పై కూడా ఆయన స్పందించారు. ఐఈ÷ఖ భూములు ప్రభుత్వానికి చెందినవేనని, ఇది కోర్టు పరిధిలో ఉన్న అంశమని ఆయన తెలిపారు. విద్యాసంస్థల అవసరాల కోసమే ఈ భూములను వినియోగిం చుకుంటామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాం లో జరిగిన భూ అక్రమాలపై

వివరాలు 2లో

## బిసి రిజర్వేషన్ల కోసం పోరాడుతాం

### – రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు రాహుల్ హామీ

2లో



## రామాయణ గాథలు థాయ్ ప్రజల జీవితాల్లో భాగం : ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,ఏప్రిల్3:** బిమ్స్‌టెక్ సదస్సులో భాగంగా ప్రధాని మోడీ థాయ్‌లాండ్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని పేటోంగ్‌టార్న్ షినవత్రాతో భేటీ అయ్యారు. థాయ్ ప్రజల జీవితాల్లో రామాయణ ఇతిహాసం లోని గాథలు భాగమని మోడీ అన్నారు. దక్షిణాసియా, ఆగ్నేయాసియా ప్రాంతాలకు చెందిన 7 దేశాల సమాగమం అయిన బంగాళాఖాత ప్రాంత బహుళ రంగ, సాంకేతిక, ఆర్థిక సహకార (బిమ్‌స్టెక్) సదస్సు కోసం రెండు రోజుల పాటు గురువారం మోడీ థాయ్‌లాండ్‌కు వెళ్లారు. ప్రధానుల భేటీ తరువాత మోడీ మాట్లాడుతూ " భారత్‌థాయ్‌లాండ్ మధ్య శతాబ్దాలుగా సంబంధాలు కొనసాగుతున్నాయి. సాంస్కృతక, ఆధ్యాత్మిక సంబంధాల తో బలమైన బంధం ఏర్పడింది. బౌద్ధమతం వ్యాప్తి మన ప్రజలను అనుసంధానించింది.

వివరాలు 2లో

## ఘనంగా దొడ్డి కొమరయ్య 98వ జయంతి వేడుకలు


**నాగారం మాజీ చైర్పర్సన్ చంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి**





**మన ప్రజా ప్రతినిది:** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో కురుమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య గారి 98వ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాగారం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కౌకుట్ల చంద్ర రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాజీ చైర్మన్ చంద్రారెడ్డి మరియు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సాయుధ పోరాటంలో అలుపెరుగని యోధుడు దొడ్డి కొమరయ్య అని ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన కురుమ సంఘం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం రాజ్,సురేష్,వివిధ పార్టీలకుచెందిననాయకులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.


## సన్న బియ్యం పంపిణీలో కేంద్ర ప్రభుత్వ పాత్ర నే ఎక్కువ



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :** రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పంపిణిలో కేంద్ర ప్రభుత్వ వాటానే పెద్దది అన్నారు బీజేవైఎం అధ్యక్షులు తాళ్ళపల్లి ప్రవీణ్ గౌడ్.దుద్దెడలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రేషన్ షాప్ ల ద్వారా ఒక్కో లబ్ధిదారునికి ఆరు కిలోల చొప్పున అందిస్తున్న సన్నబియ్యం లో ఐదు కిలోలు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇవ్వగా కేవలం ఒక కిలో బియ్యం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తూ సొమ్మొకడిది సోకొకడిది అన్న చందాన ప్రచారాలు చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ విషయంలో తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ కేంద్ర ప్రభుత్వ కృషిని, ప్రజలకు ఇస్తున్నా పథకాలను తప్పుదోవ పట్టించిన వైనం ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు.తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కేంద్ర ప్రభుత్వ చిత్త శుద్ధికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్ గౌతమ్ కు బాంబు బెదిరింపు తప్పుడు ప్రచారం





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గురువారంద మెయిల్ లో బాంబు బెదిరింపు మెసేజ్ రావడంతో జిల్లా కలెక్టర్ గౌతం పోలీస్ శాఖ వారికి సమాచారం అందించారు. బాంబు స్క్వాడ్ పోలీస్ బృందాలు కలెక్టరేట్ ను క్షుణ్ణంగా పరిశీలించి బాంబు బెదిరింపు తప్పుడు సమాచారం అని జిల్లా కలెక్టర్ గౌతమ్ కు తెలిపారు. బాంబు బెదిరింపు పై తదుపరి విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ పోలీసులను ఆదేశించారు.పోలీస్ శాఖ అన్ని విధాలుగా విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని పోలీస్ శాఖ తెలిపారు.

## ఐ ఎన్ టి ఎస్ ఓ ఒలింపియాడ్ పరీక్షలలో చైతన్య విద్యార్థుల ప్రతిభ



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:** స్థానిక శ్రీ చైతన్య పాఠశాల ముస్తఫా నగర్ ఖమ్మం విద్యార్థులు ఐ ఎన్ టి ఎస్ ఓ ఒలింపియాడ్ ఫైనల్ లెవెల్ రిజల్ట్స్ లో 78 మంది విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపల్ ఇస్మాయిల్ తెలియచేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లను అందచేశారు.ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ ఇన్చార్జి సంధ్య,ప్రైమరీ ఇన్చార్జి అజిత,డీన్ ప్రవీణ్ , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగాపాఠశాల యాజమాన్యం చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య ,డీజీఎం చేతన్ ,ప్రీ ప్రైమరీ కోర్డినేటర్ గౌతమి , ప్రైమరీ కోర్డినేటర్ పార్వతి, హై స్కూల్ కోర్డినేటర్ కృష్ణారావు విద్యార్థులను అభినందించారు.

## యువ వికాసం పథకం దరఖాస్తులకు గడువు పెంపు

**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:** నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థిక తోడ్పాటు అందించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యువ వికాసం పథకానికి ఈ నెల 14వ తారీకు వరకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు పెంచినట్టు కొండపాక మండల ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ,ఏబిసిఈడబ్ల్యూఎస్ కమ్యూనిటీకి చెందిన వారు ఆన్లైన్లో గాని ఆఫ్లైన్లో గాని దరఖాస్తు చేసుకొని, దరఖాస్తులతో పాటు సంబంధిత పూర్తి పత్రాలను మండల ప్రజా పరిషత్ ప్రజా పాలన సేవ కేంద్రంలో గడువులోగా అందజేయాలని తెలిపారు.

## దొడ్డి కొమురయ్య జయంతి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ ఉప్పల్:** తెలంగాణ చైతన్య జ్వాల, సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య గారి జయంతి సందర్భంగా వారికి మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద గల బీరప్ప దేవాలయం నందు ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.దొడ్డి కొమురయ్య గారి పోరాట స్ఫూర్తిని పుణికి పుచ్చుకొని సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు పునరంకితమవుదాం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ ,



హమాలీ శ్రీనివాస్, గట్టయ్య, బక్కయ్య వీర స్వామి, మల్లేష్



బండి లింగంతదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అనే నినాదంతో పాదయాత్ర



**మన ప్రజా ప్రతినిధి కొండపాక/కుకునూరుపల్లి మండల్:** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ,మల్లికార్జున్ ఖర్గే ల పిలుపుమేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, పార్టీ కోఆర్డినేటర్ గజవెల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో గురువారం పాదయాత్ర చేశారు కాంగ్రెస్ శ్రేణులు.దేశంలో బిజెపి పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనకు, మనుధర్మాన్ని,చతుర్వర్ణ వ్యవస్థను అమలు చేస్తున్నటువంటి బిజెపి



ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజ్యాంగపరంగా ప్రజలకు అందాల్సిన రిజర్వేషన్లు కాపాడుకోవడం కోసం బడుగు బలహీన వర్గాల మేలుకోరి, ప్రజల కనీస హక్కులను కాపాడుకోవడంలో భాగంగా బలహీన వర్గాలను చైతన్యవంతం చేస్తూ గ్రామ గ్రామాన పాదయాత్రలు నిర్వహిస్తామని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అస్థిరపరిచి రిజర్వేషన్లను రద్దు చేయాలని కుట్ర పన్నుతుంది అన్నారు,



రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కుటిల ప్రయత్నం చేస్తుంది ఈ బీజేపీ ప్రభుత్వం అన్నారు దీనిని తిప్పి కొట్టడమే మా పార్టీ ముందున్న కర్తవ్యం అంటూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు పాదయాత్ర సాగుతుంది అన్నారు.మండల పరిధిలోని రాయవరం గ్రామంలో మొదలైన ఈ పాదయాత్ర పిటి వెంకటాపూర్ ఎల్లయా గూడ గూడా గ్రామాలలో సాగింది.ఈ కార్యక్రమం లో కందుకూరి ఐలయ్య, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :** ప్రజలను పోరాట యోధులుగా తీర్చి దిద్దిన గొప్పధీశాలిదొడ్డి కొమురయ్య అని కొండపాక మండల కురుమ సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల రమేష్ కురుమ.దొడ్డి కొమురయ్య 98వ జయంతిని పురస్కరించుకొని గురువారం రోజు వెలికట్ట ఎక్స్ రోడ్డు వద్ద కొమురయ్య చిత్ర పఠానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షులు వాసరి లింగారావు,సీనియర్ నాయకులు రెడ్డిమైన రవీందర్ లతో కలిసి మాట్లాడుతూ తెలంగాణలో భూస్వాములకు వ్యతిరేకంగా అతి చిన్న వయసులోనే పోరాడిన సాయుధ యోధుడు దొడ్డి కొమురయ్య అన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా యుద్దాలు చేసి నెగ్గగాలమా అనే భయాలను లెక్కచేయకుండా, విప్లవాత్మకం



గా పోరాడి, యుద్దాల్లో ప్రజలను భాగస్వాములను చేస్తూ వారిని గొప్ప యోధులుగా తయారుచేసిన గొప్ప ధీశాలి అని కొనియాడారు.ఈ పోరాటల్లో ఆయన మరణానంతరం ఉద్యమం ఉవ్వేత్తున ఎగిసి పడి నిజాం తలవంచక తప్పలేదన్నారు.మలిదశ తెలంగాణ ఉద్యమం లోనూ ఆయన స్ఫూర్తితో ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావించింది అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపడం శుభ పరిమాణం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐలం శివ యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్లు కొయ్యడ వెంకటేశం,గజ్వేల్ సుదర్శన్, యూత్ అధ్యక్షులు వేముల బాబు, ఉపాధ్యక్షులు మేరుగు ప్రభాస్, త్రినేష్, ప్రవీణ్, నరేష్, శ్రీనివాస్, బాబు తదితరులు పాల్గొన్నారు

## చింతల రవీందర్ యాదవ్ ను కలిసిన కుమార్ యాదవ్

**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :** యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన చింతల రవీందర్ యాదవ్ ను గురువారం రోజు హైదరాబాద్ నుండి కరీంనగర్ వెళ్తున్న సమయంలో దుద్దెడ శివారులో హరిత హోటల్లో బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ కలిసి శాలువా కప్పి, బొకే అందజేస్తు శుభాకాంక్షలు తెలిపాడు.ఈ సందర్భంగా నూనె కుమార్ యాదవ్ మాట్లాడుతూ యాదవ జాతి అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడే, సేవా దృక్పథం గల చింతల రవీందర్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నిక కావడం



హర్షించదగ్గ విషయమని అన్నారు. అనంతరం చింతల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాదవులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు సాధించడంతో పాటు యాదవ జాతి అభ్యున్నతికి అహర్నిశలు దృఢ సంకల్పంతో కృషి చేస్తానని తెలిపారు. త్వరలోనే జిల్లాలు, మండలాలు, గ్రామాల వారిగా పటిష్టమైన కమిటీలను వేసి తెలంగాణ రాష్ట్రంలో యాదవ సంఘాన్ని బల పరుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్, జిల్లా అధ్యక్షులు మామిల్ల ఐలయ్య యాదవ్, జిల్లా యువత అధ్యక్షులు రాము యాదవ్, జిల్లా నాయకులు మీసం నర్సింలు యాదవ్ పాల్గొన్నారు.

## విద్యార్థులపై లాఠీ చార్జిని ఖండించిన బాలనర్సయ్య

**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :** హెచ్ సి యు భూముల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా యూనివర్సిటీ విద్యార్థులు శాంతియుత పద్ధతిలో సెక్రటేరియట్ కు ర్యాలీగా వెళుతున్న క్రమంలో పోలీసులు లాటీఛార్జ్ చేయడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాలార్సయ్య. కొండపాక మండలం వెలికట్ట చౌరస్తా వద్ద గురువారం రోజున విలేకరులతో అయన మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ భూములను లాక్కొని కాంట్రాక్టర్లకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ధరదాత్తం చెయ్యాలని చూస్తున్న ప్రభుత్వ నిర్ణయం విరమించుకొని జీవవైవిద్యాన్ని కాపాడాలన్నారు.హెచ్ సి యు భూములను కాపాడుకునే తరుణంలో విద్యార్థులు ఆందోళన చేస్తుంటే వారిపై విచక్షణ రహితంగా దాడులు చేయిస్తూ అక్రమ కేసులు బనాయిస్తూ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నారని మండిపడ్డారు. హైదరాబాదుకు ఆక్సిజన్ అందించే అడవిని కాపాడుకోకపోతే భవిష్యత్ తరాలకు తీవ్ర నష్టం జరుగుతుందని,జీవిత మనుగడనే ప్రశ్నార్థకం అవుతుందనే ఉద్దేశంతో తమ యూనివర్సిటీ భూములను కాపాడుకునే ప్రయత్నంలో నిరసనలు చేస్తున్న విద్యార్థులను గుంట నక్కలు అంటూ ముఖ్యమంత్రి సంబోధించడం మంచి పద్ధతి కాదన్నారు. ఒకనాడు అదే యూనివర్సిటీ కి మీరు వచ్చి మాట్లాడిన మాటలను మరిచార అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వ సెలవు దినాలలో బుల్డోజర్లతో యూనివర్సిటీలోకి చొరబడి,హైకోర్టు వద్దన్నా వినకుండా అడవిని విధ్వంసం చేయడం సరికాదు అన్నారు. వెంటనే సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎవరు ఏది చెప్పినా వినము అంటూ ఇలాగే వ్యవహరిస్తే గనక భవిష్యత్తు లోకచ్చి



తంగా ప్రజా ఉద్యమాలు చేయవలసి వస్తుందని అన్నారు.

## జవహర్ నగర్ సంతోష్ నగర్ లో చలివేంద్రం ప్రారంభం

**సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్వేల్ శంకర్ కాలనీ అధ్యక్షులు సంజయ్**

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సంతోష్ నగర్ విఘ్న వినాయక అసోసియేషన్ కాలనీలో నూతనంగా చలివేంద్రం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాలనీ అధ్యక్షుడు సంజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్వేల్ శంకర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు సంజయ్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా నీలా దానం గొప్పదని పేదల దాహం తీర్చేందుకు తన వంతు సాయంగా కృషి చేస్తానని మట్టి కుండలతో చలివేంద్రమును ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒకరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్వేల్ శంకర్, అకౌంటెంట్ రాము, శివ, రాజు రెడ్డి, నారాయణారెడ్డి, మహేందర్ రెడ్డి, బిక్షపతి, పోచయ్య, సత్యనారాయణ, సుదర్శన్, కనకయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల బియ్యం పెద్దల పాలు









**చేబ్రోలు, ఏప్రిల్ 3 (మన ప్రజా ప్రతినిధి) :** పేదల, బియ్యం పక్కదారి పడుతోంది ప్రభుత్వ సంకల్పాన్ని నిర్వీర్యం చేసి అడ్డదారిన అక్రమార్కుల జేబుల్లో చేరుతోంది. తనిఖీ చేసి చర్యలు తీసుకోవాల్సిన యంత్రాంగం మాముళ్ళ మత్తులో జోగుతోందనే అపవాదును మూటగట్టుకుంది. బాపట్ల, జిల్లా చుండూరు గ్రామ శివారులో ఉన్న రైస్ మిల్. అక్రమ రేషన్ వ్యాపారానికి అడ్డాగా మారిందనే ఆరోపణలు సర్వత్ర ప్రజావాణి నుండి బలంగా వినిపిస్తున్నాయి.చుండూరు పరిసర ప్రాంతాలనుండే కాక పొరుగు జిల్లాల నుండి ఈ రైస్ మిల్ నిర్వాహకుడు (పిడిఎస్ రైస్) పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ రైస్ ను భారీగా సమీకరిస్తున్నాడు. రాత్రివేళ మిల్లులో గుట్టుచప్పుడుగా రీసైకిలింగ్ చేసి రాత్రికి రాత్రే పోర్టులకు భారీగా ఎగుమతులు చేసి అడ్డదారిన కోట్లు కొల్ల గొడుతున్నాడు. అంతా బహిరంగంగానే జరుగుతున్న ఇటువైపు యంత్రాంగం కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. దారిద్రీయ రేఖకు దిగువన ఉన్న పేద సామాన్య ప్రజలకు ఆహార లోటు ఉండకూడదనే సదుద్దేశంతో వారికి బాసటగా ఉండాలని ప్రభుత్వం సంకల్పించి చౌక ధరల దుకాణాలు మరియు సంచార వాహనాల ద్వారా పిడిఎస్ రైస్ ను పంపిణీ చేస్తోంది.ఇటీవల రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఉమ్మడి గుంటూరులో రైస్ మిల్లులు తనిఖీలు చేసి అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు. ప్రభుత్వ చౌక ధరల దుకాణాల బియ్యం నిల్వ చేసి అవినీతికి పాల్పడ్డ వారిపై కేసులు నమోదు చేయించారు.ఇదే తరహాలో మంత్రి మనోహర్ చుండూరు గ్రామ శివారులో ఉన్న రైస్ మిల్లు పై ఆకస్మిక తనిఖీ చేస్తే వాస్తవాలు వెలుగు చూస్తాయని ప్రజావాణి వినిపిస్తోంది.

# మహాత్మ జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో వినతి పత్రం

### రాష్ట్ర అధికార ప్రతినిధి బిజెపి ఓబీసీ మోర్చా రంగుల శంకర్ నేత





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్:**జవహర్ నగర్ ఇంటి పర్మిషన్లు కోసం, కొత్త హౌస్ టాక్స్ మరియు, ఇల్లు, ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేసుకునే సదుపాయాన్ని కల్పించాలని వినతి పత్రం ఇవ్వడంజరిగింది.జవహర్ నగర్ లో దాదాపు 30 సంవత్సరాల నుంచి దాదాపు 318 ఎకరాలలో గ్రామ కంఠంలో నివసించే అర్హులైన వారందరికీ ఇల్లు కట్టుకోవడానికి ఇంటి పర్మిషన్లు ఇవ్వాలి, గ్రామ కంటంలో ఉన్నవారికి ఆన్లైన్ టాక్స్ లు తీసుకొని ఓనర్ల పేర్లు టాక్స్ లో వచ్చే విధంగా చేయాలని మరియు ప్లాట్లు, ఇల్లు రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా వినతి జవహర్ నగర్ లో ఇల్లు నిర్మించే వారికి ఇంటి పర్మిషన్ ఇవ్వకపోవడం వల్ల అటు ప్రభుత్వానికి రెవెన్యూపరంగా నష్టం జరుగుతుంది నష్టం జరగడమే కాకుండా పేదవారికి ఎటువంటి న్యాయం జరగడం లేదు , మరియు కొంతమంది నాయకులు దళారులు మీరు నిర్మించుకునె ఇల్లు కూలిపోకుండా ఉండాలంటే లక్షలు చెల్లించాలని మధ్యలో బేరాలు చేస్తూ ధనవంతులు అవుతున్నారు తప్ప పేదవారి కి మాత్రం ఎటువంటి న్యాయం జరగడం లేదు వాళ్లు ఇల్లు నిర్మించుకోవాలంటే దళారులకు లక్షల్లో డబ్బు చెల్లించాల్సిందే.కావున అధికార ప్రభుత్వం ప్రభుత్వము దీనిపై సరియైన న్యాయవిచారణ చేసి జవహర్ నగర్ లో ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్లు ఇవ్వాల్సిందిగా తమరితో మా యొక్క మనవి. ఇంటి పర్మిషన్ ఇవ్వడం మరియు రిజిస్ట్రేషన్లు చేయడం వల్ల అటు ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది మరియు ఇటు పేదవాడు ధైర్యంగా ఇంటి నిర్మాణం చేసుకోగలుగుతాడని తమరితో మనవి చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా సెక్రెటరీ ముత్యం సుజాత, నర్రా మమత, కె. పవిత్ర. పి లక్ష్మి , శిరీష , మనోహర్,శ్రీకాంత్ రెడ్డి,మంజు,అరుణ,హారిక పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జిల్లా:**లబ్ధిదారులు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రారంభిం చిన సన్నబియ్యం పంపిణి పథకాన్ని లబ్దిదారులందరు విని యోగించుకోవాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు తెలిపారు గురువారం శామీర్‌పేట మండల పరిధిలో గల రేషన్ దుకాణం (షాప్ నెంబర్ 3312025)లో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ ను ఇంచార్జ్ సివిల్ సప్లయ్ అధికారి డిఎస్ఓ సుగుణబాయ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. శామీర్‌పేట రేషన్ షాప్ పరిధిలో ఎంత మంది లబ్దిదారులు వున్నారు.రేషన్ సరుకులు సరఫరా ఎంత అవుతున్నాయి, క్రమం తప్పకుండా నెలవారిగా ఎంత మంది లబ్దిదారులు రేషన్ సరుకులు తీసుకుంటున్నారు, సరుకు ల వివరాలను సంబంధిత రిజిష్టర్ల లో నమోదు చేస్తున్నారా లేదా అని క్షుణ్ణంగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే బియ్యం పంపిణీ నిర్వహిస్తున్న ఫింగర్ ప్రింట్ స్కానర్‌ను,స్కానర్ రశీదులను ,తూకాన్ని కలెక్టర్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యాన్ని అందించాలన్న సంకల్పంతో చారిత్రాత్మక పథ కానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిం దన్నారు.ప్రతి రేషన్ కార్డుదారు ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ పథ కాన్ని సద్వినియోగం చేసుకోని లబ్దిపొందాలని సూచించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుండగా కార్డుదారులు రేషన్ దుకాణాల వద్ద కు వచ్చి తీసువెళ్లాలన్నారు. ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, సన్నబియ్యం పంపిణీ లో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని డీలర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూడి తహాశీల్దార్లు సంయుక్త,స్మృతి, సంబం ధిత అధికారులు, డీలర్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నేరుగా రైతుబజార్ లో కూరగాయలు అమ్ముకునేలా చర్యలు





**మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :**తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దళారులకు రైతు బజార్లో అవకాశం ఇవ్వకూడదు మొక్కజొన్న పంట కొనుగోలుకు అవసరమైన చర్యలు చేపడతాం 44 వ డివిజన్ శ్రీరామ్ నగర్ లో పున:నిర్మించిన రైతు బజార్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల ఖమ్మం రైతులు తాము పండించిన కూరగాయలను నేరుగా రైతు బజార్ లో అమ్ముకునేందుకు వీలుగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం నగరం 44 వ డివిజన్ శ్రీరామ్ నగర్ లో మున్సిపల్ సాధారణ నిధులు 58.50 లక్షలతో షెడ్లు, ప్లాట్ ఫాంలను నిర్మించి రైతు బజార్ ను ప్రారంభించారు.ఈ సందర్భం గా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి కూరగా యలు పండించే రైతులు సొంతంగా నేరుగా అమ్ముకునేందుకు సౌకర్యంగా ఉండాలని గతంలో ఏర్పాటు చేసిన రైతు బజార్ లో నేడు ఫ్లాట్ ఫాం, షెడ్లు నిర్మించి ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. పేద రైతుల కోసం కలెక్టర్ మంచి హృదయంతో ఈ పనులు పూర్తి చేశారని తెలిపారు.మార్కెట్ లో పంట పండించే రైతులకు మాత్రమే స్థానం ఇవ్వాలని, దళారులకు ఎట్టి పరిస్థితిలో అవకాశం ఇవ్వకూడదని, ఖమ్మం చుట్టుపక్కల ఉన్న రైతులు నేరుగా వచ్చి అమ్ముకోవాలని, అప్పుడు రైతులకు ఒక రూపాయి మిగలడంతో పాటు స్థానిక ప్రజలకు తాజా కూరగాయలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను త్వరలోనే ప్రారంభించేలా మార్కెటింగ్ శాఖ సంచాలకులకు ఆదేశాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రైతుకు వచ్చే లాభాలు పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా రైతు బజార్ ప్రారంభించామని అన్నారు. రైతులు ఏ పంటలు పండించాలి, ఎలా పండించాలి అనే అంశాలపై దృష్టి సారించి లాభసాటి సాగు గురించి జిల్లాలో మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని కలెక్టర్ తెలిపారు. మధ్యవర్తులను నివారిస్తూ రైతులకు అధిక లాభం లభించేలా రైతు బజార్ లను ఏర్పాటు చేశామని, 35 లక్షలతో గాంధీ చౌక్ వద్ద మరో మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, మరో నెల రోజులలో ఆ మార్కెట్ సిద్ధం చేస్తామని అన్నారు. ఈ రైతు బజార్ వద్ద రైతులు నుంచి నేరుగా వినియోగదారులు కూరగాయలను కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:**స్థానిక శ్రీ చైతన్య పాఠశాల ముస్తఫా నగర్ ఖమ్మం నందు ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమములో యుకేజి పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందచేశారు.పాఠశాల ప్రిన్సిపల్ ఇస్మాయిల్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ ఇన్చార్జి సంధ్య,ప్రైమరీ ఇన్చార్జి అజిత,డీన్ ప్రవీణ్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య ,డీజీఎం చేతన్ ,ప్రీ ప్రైమరీ కోర్డినేటర్ గౌతమి , ప్రైమరీ కోర్డినేటర్ పార్వతి , హై స్కూల్ కోర్డినేటర్ కృష్ణారావు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు..

## చేర్యాలలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు





**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ:**దొరల దురాగతాలపై తిరగబడిన బహుజన ఆత్మ గౌరవ ప్రతీక,నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు స్వర్గీయ దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యం లో చేర్యాల టౌన్ లో దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసిన సిద్దిపేట జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి అందె నాని, తోకల ఉమారాణి, రాష్ట్ర నాయకులు అందే బీరయ్య, ఒగ్గు రాజు, kycs నాయకులు మీస సత్యనారాయణ, అందే అశోక్, జంగిలి యాదగిరి, చెవిటి లింగం, ముఖ్య నాయకులతో కలిసి ఆ పోరాటయోధుడికి నివాళులు అర్పించారు.

## మీ సమస్యలను పరిష్కారించేందుకు గెలిపించారు

## సాల్వాపూర్ లో ఉచిత సన్న బియ్యం కార్యక్రమం

**-ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి**




**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం:**మీ సమస్యలను పరిష్కారించేందుకు తనను ఆశీర్వదించి గెలిపించారని జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురు వారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని బచ్చన్నపేట మండల కేం ద్రంతో పాటు సాల్వాపూర్ గ్రామంలో ఆయన ప్రారం భించి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా గారు మాట్లాడుతూ బచ్చన్నపేటలో కొన్ని ప్రాంతాలకు నీళ్లు వచ్చినా మనకు నీళ్లు రావటం లేదు ఎన్నికలప్పుడు నాకు మీ అందరి ఆశీ ర్వాదం ఇచ్చారు.కానీ ఇవాళ ప్రభుత్వాలు మారాయి.కాగా తపస్ పల్లి రిజర్వాయర్ పూర్తిగా ఎండిపోయింది.అందులోకి నీరు వచ్చేలా కూడా ప్రయత్నంచేస్తున్నా ఈ వచ్చే వానాకాలం వం కు తప్పకుండా తపస్ పల్లికి నీళ్లు తీసుకరావడం దాని ద్వారా సాల్వాపూర్‌కు కూడా వచ్చేలా ప్రయత్నంచేస్తాను అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామ ప్రజలుపాల్గొన్నారు

## నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం



**మన ప్రజాప్రతినిధి అక్బరుపేట భూంపల్లి:**మండలంలోనిలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని ప్రారంబించిందిఅని మాట్లాడారు .ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని చౌక ధరల దుకాణం ఎంఆర్ఓ మల్లికార్జున్ రెడ్డి,ఆర్ఐ లక్ష్మినారాయణ,డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణ రెడ్డి,భూంపల్లి డీలర్లు దుర్గరెడ్డి,నర్సింలు, జూలూరి నాగభూషణం. లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ.ఈ రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వడ్ల ప్రభాకర్, నాయకులు ఉల్లేంగ్గల నరేష్ అయితం శ్రీనివాస్,మాజీ వార్డు సభ్యులు దోమకొండ నర్సింలు,పంజ చంద్రం,నాయకులు పర్స స్వామి,మద్దికుంటా మహేష్,జయరాములు,రాజు తో పాటు తదితర నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ







### భూంపల్లి రేషన్ షాప్ లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన టీజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట్:** తేదీ 02-04-2025 భూంపల్లి గ్రామం,అక్బరుపేట-భూంపల్లి మండలం,సిద్దిపేట జిల్లా: రాష్ట్రం లోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని ప్రారంబించింది అని ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు .ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని చౌక ధరల దుకాణం లో ముఖ్య అతిథిగా వచ్చిన బక్కి వెంకటయ్య మండల ఎంఆర్ఓ మల్లికార్జున్ రెడ్డి,ఆర్ఐ లక్ష్మినారాయణ,డీలర్ అసోసి యేషన్ అధ్యక్షులు నారాయణ రెడ్డి,భూంపల్లి డీలర్లు దుర్గరెడ్డి, నర్సింలు,స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 17,263 రేషన్ దుకాణాలలో దాదాపు 2 లక్షల 91 వేల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డు ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు.గ్రామంలో అర్హులైన ప్రతిఒక్కరికి రేషన్ కార్డు జారీ అయ్యేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రేషన్ కార్డులు జారీ చేయిస్తానన్నారు.ఈ రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వడ్ల ప్రభాకర్,నాయకులు ఉళ్లేంగ్గల నరేష్ అయితం శ్రీనివాస్,మాజీ వార్డు సభ్యులు దోమకొండ నర్సింలు,పంజ చంద్రం,నాయకులు పర్స స్వామి,మద్దికుంటా మహేష్,జయరాములు,రాజు తో పాటు తదితర నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కాప్రా:** కాప్రా డివిజన్ పరిధిలోని వంపు గూడ కమ్యూనిటీ హాల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న బంగారు మైసమ్మ దేవాలయం నూతన ఆలయానికి భూమి పూజ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, కిట్టు ఆలయ కమిటీ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల ప్లాస్టిక్ వస్తువుల పైన అవగాహన సదస్సు



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో గురువారం ఎస్ ఆర్ యూనివర్సిటీ ఎన్ఎస్-ఎస్ విభాగం ప్రత్యేక శిబిరం (ఏప్రిల్ 1 నుండి 7) 3 వ రోజు సమర్ధవంతంగా కొన సాగింది. ఈ సందర్భంగా ఎన్ ఎస్ ఎస్ కో.. ఆర్డినేటర్ డా. కె. రవీందర్, వ్యవసాయ డీన్ డా. భూపాల్ రాజ్ల మార్గ దర్శకత్వంలో 120 మంది ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గ్రామంలో ఇంటింటికి వెళ్ళి ప్లాస్టిక్ వ్యర్థాల ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ నీ వాడకుండా పర్యా వరణాన్ని పరిరక్షించు కోవాలని గ్రామస్తులకు వివరించారు. జడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు పుల్ల. సంపత్ స్టాఫ్ సహకారంతో గ్రామంలో వాలంటీర్లు జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల గోడలకు పెయింట్ వేసి శుభ్ర పరిచారు. ఈ కార్యక్రమాలు గ్రామస్థుల నుండీ మంచి స్పందన పొందాయి. ఎస్ ఆర్ యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ విభాగం పర్యా వరణ పరిరక్షణ సామాజిక సేవలలో తమ కృషిని కొనసాగిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# హసన్ పర్తి గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా పిట్టల కుమారస్వామి



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**హనుమకొండ జిల్లా హసన్ పర్తి గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్య వర్గాన్ని గురువారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు హసన్ పర్తి జడ్. పి. హెచ్. ఎస్ హైస్కూల్లో హసన్ పర్తి పౌర సమాజం జేఏసీ చైర్మన్ అనుమాండ్ల విద్యా సాగర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హసన్ పర్తి నూతన గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా పిట్టల కుమారస్వామి, కన్వీనర్ గా పెద్దమ్మ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా జన్ను కిషన్ గౌరవ అధ్యక్షులు గా గురుమూర్తి శివ కుమార్ గౌరవ సలహాదారు అనుమాండ్ల విద్యాసాగర్ కో కన్వీనర్ 1)దీకొండ బిక్షపతి 2) ఎస్టి రమేష్ ఉపాధ్యక్షులు 1)దాడి రాజు యాదవ్ 2)నల్ల కిరణ్ 3)పెద్దమ్మ క్రాంతికుమార్ ముదిరాజ్ 4)మానుపాటి రమేష్ 5)గోపరాజు కుమారస్వామి 6)పోతరాజు మధుకర్ కోశాధికారిగా జనగాని ప్రశాంత్ గౌడ్ ఉపకోశాధికారి మేకల హరిశంకర్ కార్యదర్శి 1)వేల్పుల సాయికుమార్ 2)శీలం వంశీ సంయుక్త కార్యదర్శి 1)పెద్దమ్మ ప్రశాంత్ 2)వెలిగేటి తిరుపతిరెడ్డి మీడియా ఇంచార్జ్ దాడి చిరంజీవి యాదవ్ కార్యవర్గ సభ్యులు మట్టెడ సుమన్, మర్రి శ్రీనివాస్, కర్ణ కంటి రాకేష్ చారి, బొల్లు యుగేందర్, ఉప్పుల సురేందర్, సట్కూరి సంతోష్ రాజ్, గంట నగేష్ కన్నయ్య, ఓదెల కనకయ్య, ఎస్టి రాజు ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పిట్టల కుమారస్వామి మాట్లాడుతూ..పట్టణ సమస్యలను పరిష్కరించు కోవడానికి, ప్రజా ప్రతినిధుల, ప్రభుత్వం, అధికారుల దృష్టికి ప్రజల సమస్యలను తీసుకు వెళ్లడానికి రాజకీయాల కతీతంగా అభివృద్ధి కమిటీ పని చేస్తుందన్నారు. గ్రామాన్ని అభివృద్ధి దశలో తీసుక వెళ్లేందుకు తమ వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఇందుకు గ్రామస్తులు కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాటేటి భాస్కర్ చేనేత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు హసన్ పర్తి, గ్రామ పురోహితులు గురుమూర్తి గురుదత్తు, బి ఆర్ ఎస్ యూత్ నాయకులు జిర్ర అనిల్ కుమార్ దాసరి నగేష్ , విద్యార్థి జేఏసీ అధ్యక్షులు చెన్నూరి శ్రీకాంత్, బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు ఇమ్మడి రాజేందర్, ఆర్ టి సి కార్మిక సంఘం నాయకులు మేకల యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తో దొరికిన యువకుడు అరెస్టు

### హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి.!

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**హనుమకొండ బస్టాండ్ సర్కిల్ వద్ద ఒక యువకుడు లగేజ్ బ్యాగ్ పట్టుకొని అనుమానంగా ఉండటంతో పోలీసులను చూసి పారి పోవుటకు ప్రయత్నం చేయగా ఎస్సై కిషోర్ సిబ్బందితో నిందితుడిని పట్టుకొని బ్యాగును ఓపెన్ చేసి చూడగా 12 ప్యాకెట్స్ ఎండు గంజాయి ఉండగా దానిని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తీసుకురాగా హనుమకొండ అడ్మిన్ ఎస్ఐ కె అశోక్ కుమార్ కేసు నమోదు చేసి అరెస్టు చేసినారు. నిందితుడు గౌతమ్ భరత్ సిందే వయసు 23 సంవత్సరాలు గుజరాత్ రాష్ట్రానికి చెందినవాడు. నిందితుడిని రిమాండ్ పై హైకోర్టులో హాజరు పరుస్తామని చెప్పినారు. నేరస్తుని తల్లి దండ్రులు చనిపోయారు. నేరస్తుడు రైళ్లలో సమాసాలు అమ్ముతుండగా ఆరు నెలల క్రితం ముంబై కి చెందిన అర్జున్ పరిచయమై సమోసాలు అమ్మితే ఎన్ని డబ్బులు వస్తాయని నేను చెప్పినట్టు చేస్తే 5000 రూపాయలు ఇస్తాను అని చెప్పగా ఆశపడి నిందితుడు ఓకే అని చెప్పినాడు. అందుకు అర్జున్ ఒక గంజాయి బ్యాగ్ ఇస్తాను నేను చెప్పిన రైల్వే స్టేషన్కు తీసుకువెళ్లి ఇవ్వాలి అని చెప్పగా ఓకే అన్నాడు. ఈ పని




చేయడానికి మొదటగా నవంబర్ నెలలో అర్జున్ సూరత్ కు వచ్చి బెల్గాం రైల్వే స్టేషన్లో వెళితే అక్కడ నెహ్రూ బాయ్ గంజాయి ఉన్న బ్యాగు ని ఇస్తే ముంబైకి తీసుకొని వచ్చాడు. ఆ బ్యాగును అర్జునుకు ఇవ్వగా 5000 రూపాయలు నిందితుడికి ఇచ్చాడు. తర్వాత నాలుగు రోజుల క్రితం అర్జున్ నిందితుడికి ఫోన్ చేసి ఒరిస్సా లోనీ బెల్గాం రైల్వే స్టేషన్ కి వెళితే అక్కడ నెహ్రూ బాయ్ గంజాయి బ్యాగు ఇస్తాడు. దాన్ని తీసుకొని నిన్నటి రోజున ఒరిస్సా లోని బెల్లం రైల్వే స్టేషన్ కు వెళ్లాడు. నెహ్రు బాయ్ గంజాయి బ్యాగు ఇవ్వగా కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైలులో తీసుకొని వస్తుండగా పోలీసులు గంజాయి గురించి తనిఖీలు చేస్తున్నారని తెలిసి వరంగల్ రైల్వే స్టేషన్ లో ట్రైన్ దిగి ఆటో వారిని హైదరాబాదు వెళ్ళుటకు మాట్లాడుతుండగా పోలీసులు పట్టుకొని హన్మకొండ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి ఎస్సై అశోక్ కుమార్ కిషోర్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# జాబ్ మేళ ను సద్వినియోగం చేసుకోవాలి

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు కలెక్టర్ సత్య శారద విజ్ఞప్తిచేశారు. తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు టాస్క్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సత్య శారద సూచించారు. జాబ్ మేళాకు సంబంధించిన సన్నాహాక సమావేశం గురువారం వరంగల్ లోని ఎంకే నాయుడు ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి పలు కంపెనీల ప్రతినిధులు, బీసీ, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు... డిఆర్డిఓ జిఎం, జడ్పీ సీఈవో, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రామేశ్వర్, మెప్మా ప్రతినిధులు సుమారు 200 మంది వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, తమ పేరును నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిర్వాహకులు విడుదల చేసిన పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకో వాలన్నారు. ఏప్రిల్ 10వ తేదీన ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభం అవుతుందని కలెక్టర్ గుర్తు చేశారు.

# కిట్స్ వరంగల్ లో ఘనంగా ముప్పై ఆరవ (36) వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలు

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**కిట్స్ వరంగల్ -కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, వరంగల్ (కిట్స్ డబ్ల్యు) ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో ముప్పై ఆరవ (36) వార్షిక క్రీడా దినోత్సవం-2025ను క్రీడా మైదానంలో ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఈ వేడుకకు ముఖ్య అతిథి, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు జె.బి.ఎస్.విద్యాధర్, రాజ్యసభ మాజీ ఎంపీ, కిట్స్ డబ్ల్యు చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కిట్స్ డబ్ల్యు కోశాధికారి, పి. నారాయణ రెడ్డి, మేనేజ్మెంట్ సభ్యు లు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు జె.బి.ఎస్. విద్యాధర్ మాట్లాడు తూ ప్రాచీన నాగరికత నుంచి క్రీడలు మానవ సంస్కృతి, చరిత్రలో అంతర్భాగమన్నారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి సహాయ పడతాయి మరియు జీవితంలోని ఏ దశలోనైనా మీ క్రీడా ఆసక్తిని కొనసాగించగలవు. జీవితంలో ఒడి దుడుకులను ఎదుర్కొని శారీరకంగా దృఢంగా ఉండటానికి క్రీడాకారులు శక్తిని ఇస్తారు. క్రీడలు మీ విద్యా నాణ్యతను తెరుస్తాయి. అంతర్లీన ప్రతిభను మెరుగు పరుస్తారయి. క్రీడల లో పాల్గొనడం ముఖ్యమని, ఆటలో గెలుపు, ఓటమీ అనేది కార్యాచరణలో భాగమని వివరించారు. క్రీడలలో పాల్గొనడం ఆరోగ్యాన్ని నిర్ణయిస్తుంది. ఇది మీకు గౌరవాన్ని నేర్పుతుంది, మీ నైపుణ్యాన్ని పెంచుతుంది, స్వీయ ప్రేరణ మరియు స్వీయ-సాధికారత. సున్నితమైన హృదయాన్ని కలిగి ఉండండి. మీ జీవితంలో మెరుగైన జీవితాన్ని సృష్టించండి, ఎల్లప్పుడూ చురుకుగా ఉండండి, దృష్టి కేంద్రీకరించండి.అసాధ్యమైనది ఏదీ లేదని, అభిరుచితో కూడిన బలమైన కోరిక ఉంటే అన్నీ సాధ్యమేనని తేల్చి చెప్పారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్. కె. అశోక రెడ్డి ప్రకారం, విద్యార్థులు క్రీడలు మరియు సాంకేతిక విద్యా వేత్తలను సమతూకం చేసే నేర్పరి వాతావరణం ఇది మానసిక, శారీరక దృఢత్వాన్ని ఏకీకృతం చేస్తుంది, మీలో దాగి ఉన్న శక్తిని ఛార్జ్ చేస్తుంది, క్రీడా ఈవెంట్లు కేవలం శారీరక బలం కోసం మాత్రమే కాదు, ఇది విమర్శనాత్మక ఆలోచనను, సమస్య పరిష్కార సామర్థ్యాలను అభివృద్ధి చేస్తుంది మరియు సాంకేతిక విద్యకు చాలా విలువను జోడిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఫార్మర్ ఎంపి, కిట్స్ డబ్ల్యు ఛైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు అధ్యక్ష ఉపన్యాసం చేశారు. ఆటలు మరియు క్రీడలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు తమ సిబ్బంది వ్యక్తిత్వ నైపుణ్యాలు, వినూత్న నైపుణ్యాలు, సృజనాత్మక నైపుణ్యాలు మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించు కోవచ్చు. అత్యంత ఉపయోగ కరమైన మౌలిక సదు పాయాలను అభివృద్ధి చేయడానికి సమాజ ప్రయోజనం కోసం మంచి ఇంజనీర్ గా మారడానికి కిట్స్ వరంగల్ నేరుగా బలీయంగా ముడిపడి ఉంది. విద్యార్థులు భావోద్వేగ సమతుల్యత, విమర్శనాత్మక ఆలోచన, ఆధ్యాత్మిక దృక్పథం, ప్రవర్తన మరియు సత్ప్ర వర్తనను కొనసాగించాలని ఆయన సగర్వంగా తెలిపి ముగించారు.ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి. రమేష్ రెడ్డి మాట్లాడుతూ 2024-2025 విద్యా సంవత్సరంలో 40కి పైగా క్రీడలు, ఆటలు నిర్వహించామన్నారు. విద్యార్థుల్లో విజేతలకు మొత్తం 12 ట్రోఫీలు మరియు 400 పతకాలు మరియు అధ్యాపకులకు వివిధ క్రీడా కార్యక్రమాల విజేతలకు 60 పతకాలు ప్రదానం చేశారు. అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తూ చదువు లోనే కాకుండా క్రీడలు, ఆటల్లో కూడా బెంచ్మార్క్ లు సృష్టిస్తున్నాం అని సగర్వంగా చాటి చెప్పారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ డిపార్ట్మెంట్ ప్రకారం, డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి ప్రతి విద్యా సంవత్సరంలో బి.టెక్., ఎం.టెక్ కోసం ఇంట్రామ్యూరల్ పోటీలు నిర్వహిన్ చాము. విజేతలు మరియు రన్నర్లకు ఫుట్ బాల్, బాస్కెట్బాల్, హ్యాండ్బాల్, బాక్సింగ్, వ్యాలీ-బాల్ మరియు కబడ్డీ వంటి ఆటలలో బహుమతుల పంపిణీ, అథ్లెటిక్స్ లో బంగారు, రజత, కాంస్య పతకాలు కూడా అందజేశారు. ఈ కార్య క్రమంలో కిట్స్డబ్ల్యు కోశాధికారి పి. నారాయణ రెడ్డి, మేనేజ్మెంట్ సభ్యులు, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొ. ఎం. కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి.రమేష్ రెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ పి ఆర్ ఓ డాక్టర్ డి. ప్రభాకరా చారి, వివిధ విభాగాల డీన్లు, వివిధ విభాగాల విభాగాధి పతులు, స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి విద్యార్థి సమన్వయ కర్త, పీఈడీ ఫ్యాకల్టీ కె. వెంకటస్వామి, యస్. మహేష్, ఆర్. నాగరాజు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థి ప్రతినిధులు, అధ్యాపక సభ్యులు మరియు 1000కి పైగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.